నేడు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న గవర్నర్


ఏపీ గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

తిరుమల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. శనివారం రాత్రి ఆయన తిరుమలకు చేరుకోగా.. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి రచన అతిథి గృహం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్‌కు దర్శనం ఏర్పాట్లు చేశారు.

ఇస్రోలో విజయోత్సాహం


క్రూమాడ్యూల్‌ను సేవ్ చేసిన తరువాత సెలెబ్రేట్ చేసుకుంటున్న కోస్టల్ నేవీ అధికారులు, సిబ్బంది

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం ఇక్కడి నుంచి ప్రయోగించిన గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ టీబీ–డీ1 ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు సంబరాల్లో మునిగితేలారు. ఈ ప్రయోగంలో క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టంను అంతరిక్షంలోకి పంపించి దాన్ని సురక్షితంగా కోస్టల్ నేవీ గార్డ్స్ సేవ్ చేశారు. భూమి నుంచి 17 కిలోమీటర్ల ఎత్తులో అంతరిక్షంలోకి వెళ్లి పది పారాచూట్ల సహాయంతో సముద్రంలో పడిన క్రూ మాడ్యూల్‌ను కోస్టల్ నేవీ గార్డ్స్ సురక్షితంగా కాపాడారు. మానవులను అంతరిక్షంలోకి పంపించే ప్రయోగాలకు ఇది తొలిమెట్టుగా ఇస్రో పేర్కొంది.

కోన అభివృద్ధికి మాస్టర్ ప్లాన్


ధర్మప్రచార వారోత్సవల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు: పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రాపూరు సమీపంలోని తెలుగుగంగ అతిథి గృహంలో శనివారం ధర్మప్రచారవారోత్సవాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచలకోన క్షేత్రం అభివృద్ధి చెందితే చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఇప్పటికే మాస్టర్ ప్లాన్ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అటవీశాఖ అధికారుల నుంచి దేవస్థానానికి 150ఎకరాల భూమి అందిందని, ఈ భూమిలో టూరిజం, టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. టీటీడీ నిధులతో నిర్మించిన డార్మింటరీని చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి త్వరలో ప్రారంభిస్తారని చెప్పారు. అలాగే నూతన అన్నదాన సత్రం, శుభం మండపం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. పెంచలకోనలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో శ్రీవారి కల్యాణం, అన్నమాచార్యకీర్తనలు, ప్రవచనాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈనెల 25న రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీవారి కల్యాణం నిర్వహిస్తామన్నారు. అలాగే 26న సైదాపురంలో, 27న బాలాయపల్లిలో, 28న డక్కిలిలో, 29న వెంకటగిరిలో, 30న కలువాయిలో, 31న పెంచలకోన క్షేత్రంలో శ్రీవారి కల్యాణాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దండోలు నారాయణరెడ్డి, సొసైటీ అధ్యక్షులు పాపకన్ను వేణుగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, నెల్లూరు రవీంద్రారెడ్డి, నాయకులు చెంచురామిరెడ్డి, రవికుమార్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, నెమళ్లపూడిసురేష్‌రెడ్డి, పెంచలకోన దేవస్థాన ఈఓ జనార్దన్‌రెడ్డి, ప్రధానార్చకులు పెంచలయ్యస్వామి పాల్గొన్నారు.

పథకాలతో సీఎం జగన్ చరిత్ర

వెంకటగిరిరూరల్: సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఐదో వార్డు కుమ్మరిగుంట, దొమ్మరపాళెంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు ఎస్ శేఖర్, సుబ్బారావు, నారాయణ, మాడా జానకిరామ్, నేతలు హరి, మోహన్, గణేష్‌రెడ్డి, పేజీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాదాసుకు నేదురుమల్లి పరామర్శ

కలువాయి: మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరాన్ని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన శనివారం కుల్లూరులోని మాదాసు నివాసానికి వెళ్లి పరామర్శించారు.

పెళ్లికి ప్రేమి'కులం' అడ్డు!

- కులాంతర వివాహానికి ఒప్పుకోని ప్రియుడు
- మనస్తాపానికి గురైన ప్రియురాలు
- ఫోన్‌లో ప్రియుడితో మాట్లాడుతూ ఆత్మహత్య
- వెంకటగిరిలో ఘటన



ఆత్మహత్య చేసుకున్న కావ్య, కావ్య (ఫైల్)

వెంకటగిరి రూరల్: ప్రేమిస్తున్నానంటూ నమ్మబలికాడు. పెళ్లి చేసుకుంటానని దగ్గరయ్యాడు. ఆపై పెళ్లిమాట ఎత్తగా ఎప్పటికప్పుడు దాటవేస్తూ తప్పించుకోవడం ప్రారంభించాడు. గట్టిగా నిలదీయగా.. 'మీది వేరే కులం.. నిన్ను చేసుకోవడం మా ఇంట్లో వాళ్లకు ఇష్టం లేదు' అంటూ ముఖంపై తెగేసి చెప్పేశాడు. పాపం.. అతనే జీవితమని నమ్ముకున్న ఆ ప్రియురాలి మనసు కకావికలమైంది. తీవ్ర మనస్తాపానికి గురైంది. మిద్దెపై నుంచి ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడుతూ ఉరివేసుకుని తనువు చాలించింది. ఈ ఘటన వెంకటగిరి పట్టణంలోని 5వ వార్డు కాలేజీ మిట్టలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు మృతురాలి తల్లి భారతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. భారతికి కుమారుడు, కుమార్తె కావ్య ఉన్నారు. కావ్య (25) బీటెక్ పూర్తిచేసి పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో పనిచేస్తోంది. రెండేళ్ల క్రితం ఆమె ఓ ప్రైవేటు కంపెనీలో ఉపాధి నిమిత్తం విధులు నిర్వర్తిస్తుండగా పెళ్లకూరు మండల కేంద్రానికి చెందిన తేజతో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారడంతో తేజ పెళ్లి చేసుకుంటానని కావ్యను నమ్మించాడు. దీంతో కావ్య తేజకు దగ్గరైంది. అలా రెండేళ్ల వరకు గడిచాయి. కావ్య తేజాతో పెళ్లి విషయంపై మాట్లాడినప్పుడల్లా అతను ఏదో ఒకరకంగా మాట్లాడుతూ దాటవేసేవాడు. కావ్య అతన్ని గట్టిగా ప్రశ్నించడంతో 'మీది వేలే కులం.. మాది వేరే కులం.. నిన్ను పెళ్లిచేసుకోవడం మా ఇంట్లో వాళ్లకు ఇష్టం లేదు. నిన్ను నేను పెళ్లి చేసుకోలేను' అంటూ యువతికి సమాధానం ఇచ్చాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన కావ్య శుక్రవారం రాత్రి ప్రియుడు తేజాకు చివరిసారిగా ఫోన్‌చేసి పెళ్లి చేసుకోమని ప్రాధేయపడింది. అతను ఒప్పుకోకపోవడంతో విధిలేని పక్షంలో ఆ యువతి ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడుతూ తన ఇంటి మిద్దెపైన ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కావ్య ఎంతకీ కనిపించకపోవడంతో అనుమానంతో కుటుంబ సభ్యులు మిద్దెపైకి వెళ్లి పరిశీలించగా.. ఆమె విగత జీవిగా ఉరితాడుకు వేలాడుతోంది. కావ్య ఫోన్ కాల్‌డేటా ఆధారంగా ఆధారంగా మృతురాలి తల్లి భారతి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కావ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

17 ఎర్రచందనం దుంగల స్వాధీనం


పట్టుపడిన ఎర్రచందనం దుంగలతో అటవీశాక సిబ్బంది

రాపూరు: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, తెగచర్ల గ్రామ సమీపంలోని అడవిలో శుక్రవారం అర్ధరాత్రి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన 17 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు రాపూరు అటవీశాఖ రేంజర్ రవీంద్రబాబు తెలిపారు. ఆయన కథనం.. జిల్లా అటవీశాఖ అధికారికి ముందుగా అందించ సమాచారం మేరకు జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు, రాపూరు, నెల్లూరు రేంజ్‌లో అటవీశాఖ అధికారులను అప్రమత్తం చేశాం. పోరుమామిళ్ల నుంచి ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా చేస్తున్నట్టు సమాచారం అందడంతో అన్ని చెక్‌పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేశాం. అందులో భాగంగా శుక్రవారం రాత్రి రాపూరు మండలం, తెగచర్ల గ్రామ సమీపంలో అడవిలోకి కారు వెళ్లినట్లు గుర్తించాం. ఆ ప్రాంతంలో అటవీశాఖ సిబ్బంది నిఘా ఉంచారు. సోమశిల జలాశయం బాక్ వాటర్ వద్ద నుంచి తీసుకువచ్చిన ఎర్రచందనం దుంగలను కారులో ఎక్కించేందుకు సిద్ధం చేస్తుండగా అటవీశాఖ సిబ్బంది ఒక్కసారిగా వారిని చుట్టుముట్టడంతో స్మగ్లర్లు రాళ్లతో దాడీ చేస్తూ అడవిలోకి పారరయ్యారు. అందులో తమిళనాడుకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు రేంజర్ తెలిపారు. 17 ఎర్రచందనం దుంగలు, కారు, రెండు మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన ఎర్రచందనం విలువ దాదాపు రూ.5 లక్షలు ఉంటుందని తెలిపారు. దాడుల్లో అటవీశాఖ సిబ్బంది వరప్రసాద్, బాలాజీ, ప్రవీణ్, నాగులు, బాగ్యరాజు, వెంకటేశ్వర్లు, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగం చిరస్మరణీయం


అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న అడిషనల్ కమాండెంట్ అరుణ్‌బోస్

వెంకటగిరిరూరల్: విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగం చిరస్మరణీయమని 9వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అరుణ్‌బోస్ పేర్కొన్నారు. మండలంలోని వల్లివేడు సమీపంలో ఉన్న 9వ బెటాలియన్‌లో అడిషనల్ కమాండెంట్ అరుణ్‌బోస్ ఆధ్వర్యంలో పేరేడ్ గ్రౌండ్‌లో పోలీసు అమరులవీరుల దినోత్సవం శనివారం నిర్వహించారు. అమరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. అమరుల స్థూపం వద్ద అడిషనల్ కమాండెంట్ అరుణ్‌బోస్ నివాళులర్పించారు.


కేశవులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఐ

త్యాగాలు మరువలేనివి

కలువాయి: పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని రాపూరు సీఐ సుబ్రహ్మణ్యం అన్నారు. పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలువాయి బస్టాండ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద అనకర్ల కేశవులు చిత్ర పటానికి నివాళులర్పించారు. అనకర్ల కేశవులు కుటుంబ సభ్యులు సహకారంతో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కేశవులు తల్లిదండ్రులు పెంచలమ్మ, చెన్నయ్య, కుటుంబ సభ్యులు, ఎస్ఐ మహేంద్ర, సీఆర్ఎమ్‌టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ.. పలువురికి గాయాలు


రాపూరు: ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు


రాపూరు: క్షతగాత్రులు

రాపూరు: రాపూరు–పెంచలకోన జాతీయరహదారిలోని తిక్కన పార్కు వద్ద శనివారం ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ కొనడంతో పలువురు స్వల్పంగా గాయపడినట్లు ఎస్ఐ మాల్యాద్రి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. రేణిగుంటకు చెందిన మరిదాస్, ఆయన భార్య మరియమ్మ తమ కుమార్తె, కుమారుడిని ప్రకాశం జిల్లా సీఎస్ పురం గ్రామంలో హాస్టల్‌లో వదలడానికి వెళుతుండగా పెంచలకోన నుంచి రాజంపేటకు వెళుతున్న ఇన్నోవా కారు ఢీ కొనడంతో మరియమ్మ, మరిదాస్ తీవ్రంగా గాయపడ్డారు. ఇన్నోవాలో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడినవారిని గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

కారు బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

దొరవారిసత్రం: కలగుంట సమీపంలోని ఫ్లైఓవర్ వద్ద చెన్నై నుంచి నెల్లూరు వైపునకు వెళుతున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అజిత్ గాయపడిన ఘటన శనివారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీసీ గురుకులాల్లో అత్యుత్తమ బోధన


బీసీ గురుకుల పాఠశాలలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలిస్తున్న సెక్రటరీ కృష్ణమోహన్

కోట: బీసీ గురుకులాల్లో అత్యుత్తమ విద్యాబోధన అందిస్తున్నట్లు రాష్ట్ర బీసీ గురుకులాల కార్యదర్శి కృష్ణమోహన్ తెలిపారు. కోట బీసీ గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. పాఠశాలలో రూ.20 కోట్లతో నిర్మిస్తున్న నూతన భవనాలను పరిశీలించారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ప్రిన్సిపల్ నారాయణరావు ఉన్నారు.

క్లుప్తంగా

భూములు పంచాలని వినతి



తహసీల్దార్‌కు వినతపత్రం అందజేస్తున్న సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు

చిల్లకూరు: కడివేడు రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములను పేదలు సాగు చేసుకునేలా పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు కమ్మవారిపాళెం దళితులు శనివారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని కమ్మవారిపాళెం సర్పంచ్ సీ నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్ రాజేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది దళితులు శనివారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌ను కలుసుకుని, తమ గోడు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి మిల్టన్, స్టాలిన్, పాల్ సురేంద్ర, ఆనందయ్య, బాబు, వెంకటసుబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్‌శేఖర్‌రెడ్డికి ఎమ్మెల్సీ పరామర్శ



ఉదయ్‌శేఖర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ బల్లికళ్యాణ్‌చక్రవర్తి

వాకాడు: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డిని శనివారం ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌చక్రవర్తి పరామర్శించారు. ఎమ్మెల్సీ అనంతరం వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యుడు డాక్టర్ నేదురుమల్లి పద్మనాభరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు విషయాలపై ఉదయ్‌శేఖర్‌రెడ్డితో చర్చించారు. ఆయన వెంట నాయకులు పీ కోటేశ్వరరెడ్డి, గౌరవరెడ్డి, సాయిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రవీంద్ర, బాక్కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరించండి

దక్కిలి: ఎస్సీ, ఎస్టీల (దళితులు, గిరిజనలు) సమస్యలు పరిష్కరించాలని ఏపీ ప్రజా సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో శనివారం తహసీల్దార్ రమేష్‌బాబుకి వినతిపత్రం అందజేశారు. ఏపీ ప్రజా సంఘాల నాయకుడు జీ మునెయ్య మాట్లాడుతూ దళితులు, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూ ములకు పట్టాలు మంజూరు చేయాలన్నారు. స్పందించిన తహసీల్దార్ సమస్యలపై విచారణ చేసి అర్హులైన పేదలందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎం చెంచుకృష్ణ, డీ కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకుడు కే వెంకటేశ్వర్లు, మాల మహానాడు నేత మునెయ్య పాల్గొన్నారు.

తడలో మేరా మట్టి- మేరాదేశ్ ర్యాలీ

తడ: మేరా మట్టి- మేరాదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం తడకండ్రిగ సచివాయం ప్రాంగణంలో ఎంపీడీఓ ఆమోసుబాబు సమక్షంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసు, తిరుపతి సెహ్రూ యువ కేంద్రం, స్వచ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎంఎం రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత దేశ భక్తి గీతం ఆలపించారు. కార్యక్రమానికి ఎంపీపీ కే రఘురెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కే వెంకటేష్, తడకండ్రిగ ఉప సర్పంచ్ అఫ్రిది, సీసీఆర్ జేఎస్ సభ్యులు జీ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భాగ్యమునివ్వవే.. బాలాత్రిపుర సుందరి

సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా సూళ్లూరుపేట చెంగాళమ్మ శనివారం బాలాత్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. అలగే పలు ఆలయాల్లో అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులను కటాక్షించారు.



సూళ్లూరుపేట రూరల్: బాలాత్రిపుర సుందరిగా చెంగాళమ్మ



రాపూరు: విద్యాలక్ష్మి అలంకరణలో ఆదిలక్ష్మీదేవి



చిల్లకూరులో శత కలశాల ఊరేగింపు

బాలా త్రిపురసుందరిగా చెంగాళమ్మ

సూళ్లూరుపేట రూరల్: చెంగాళమ్మ శనివారం బాలాత్రిపురసుందరి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయంలో చండీయాగం చేశారు. పట్టణంలోని సాయినగర్, పరమేశ్వరినగర్, మహదేవయ్య నగర్, ఝాన్సీనగర్, సంజీవయ్య నగర్, ఇందిరా నగర్ వాసులు అమ్మవారికి సారె సమర్పించారు. కన్యకా పరమేశ్వరికి బాలాత్రిపురసుందరి అలంకారం చేశారు.

విద్యాలక్ష్మిగా ఆదిలక్ష్మీదేవి

రాపూరు: పెంచలకోనలో ఉన్న ఆదిలక్ష్మిదేవి అమ్మవారు శనివారం విద్యాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాపూరులోని కన్యకాపరమేశ్వరికి ధనలక్ష్మీదేవి, వేపినాపి సమీపంలోని అంకమ్మకు మహాలక్ష్మీదేవిగా అలంకారం చేశారు.

అమ్మవార్లకు వివిధ అలంకారాలు

గూడూరురూరల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో రాజరాజేశ్వరికి మహాలక్ష్మి దేవిగా కన్యకా పరమేశ్వరికి శ్రీపార్వతీదేవి అలంకారం, గంగమ్మకు దుర్గాదేవి అలంకారం చేశారు. సాయిసత్సంగ నిలయంలో విజయదుర్గ అమ్మవారికి మహాసరస్వతి, ధర్మరాజులస్వామి దేవస్థానంలో ద్రౌపదీదేవికి సరస్వతీదేవి, సొసైటీకాలనీలోని నారాణమ్మ పేరంటాళ్లకు శ్రీసరస్వతీ దేవి అలంకారం చేశారు.

గాయత్రీదేవిగా బాలాత్రిపురసుందరి

సైదాపురం: మండల కేంద్రంలోని బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారు శనివారం గాయత్రీదేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి చండీహోమం, పూలంగిసేవ నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

లలితా త్రిపురసుందరిగా రేణుకా ఎల్లమ్మ

దక్కిలి: వెలికల్లు గ్రామదేవత రేణుకా ఎల్లమ్మ లలితా త్రిపురసుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవుని వెల్లంపల్లెలోని స్తంభాలగిరీశ్వరయ్య స్వామి ఆలయంలో ఉన్న పార్వతీదేవి శనివారం మహలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

నెమలిచీరలో ముత్యాలమ్మ

చిల్లకూరు: తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి నెమలి ఈకలతో చేసిన చీరను అలంకరించారు. ఉదయం అష్టోత్తర శత కలశాభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారికి సరస్వతీదేవిగా అలంకరణ చేసి మాడ వీదుల్లో ఊరేగించారు. అలాగే కలవకొండలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదిలక్ష్మి అమ్మవారు లలితా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సర్పంచ్ ఉడతా సుబాషిణి, శ్రీనివాసులు, ఉడతా వెంకటేశ్వర్లు, విజయమ్మ, నెల్లూరు శ్రీనివాసులు, లీలా ఉభయకర్తలుగా వ్యవహరించారు.

కాళికాదేవిగా కామాక్షిదేవి

చిట్టమూరు: మండలంలోని మల్లాంలో ఉన్న కామాక్షిదేవి సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు శనివారం కాళికాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మూల విరాట్‌కు కుంకుమ అలంకరణ చేశారు.

ప్రత్యేక అలంకరణల్లో అమ్మవార్లు

నాయుడుపేటటౌన్: మండలంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు. గ్రామదేవత పోలేరమ్మకు మహాలక్ష్మీదేవి, మూగాంబికాదేవికి అన్నపూర్ణాదేవి, వాసవీ కన్యకాపరమేశ్వరికి సరస్వతీదేవి, దుర్గామల్లేశ్వరికి లలితా త్రిపుర సుందరి అలంకరణ చేశారు.



సూళ్లూరుపేట రూరల్: బాలాత్రిపుర సుందరిగా కన్యకాపరమేశ్వరి, రాపూరు: మహాలక్ష్మీదేవిగా అంకమ్మ, గూడూరురూరల్: రాజరాజేశ్వరి, పార్వతీ దేవిగా కన్యకా పరమేశ్వరి, దుర్గాదేవిగా గంగమ్మ, మహాసరస్వతీ దేవిగా విజయదుర్గ, సైదాపురం: గాయత్రిదేవి అలంకరణ, దక్కిలి: మహలక్ష్మీదేవిగా పార్వతీదేవి



దక్కిలి: లలితాత్రిపురసుందరిగా రేణుకా ఎల్లమ్మ, చిల్లకూరు: నెమలి చీరలో ముత్యాలమ్మ, చిట్టమూరు: కాళికాదేవిగా కామాక్షిదేవి, నాయుడుపేటటౌన్: మహాలక్ష్మీదేవిగా పోలేరమ్మ, చిల్లకూరు: లలితాత్రిపురసుందరిదేవిగా ఆదిలక్ష్మి, నాయుడుపేటటౌన్: అన్నపూర్ణదేవిగా మూగాంబికాదేవి, లలితాత్రిపురసుందరిగా దుర్గామల్లేశ్వరి, సరస్వతీదేవిగా కన్యకా పరమేశ్వరి దేవి

సక్రమంగా పంపిణీ చేయాలి

చిల్లకూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీడీఓ నిర్మలాదేవి సూచించారు. మండలంలోని ఏరూరు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మంచి పౌష్టికాహారం అందిస్తుందన్నారు. కోడిగుడ్లు, పాలు అందిస్తున్న క్రమంలో గర్భిణులు వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఈఓపీఆర్‌డీ మాణిక్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివజ్యోతి, పంచాయతీ కార్యదర్శి చైతన్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గూడూరురూరల్: పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. గూడూరులోని మాయాబజార్ ప్రాంతంలో ఉన్న సీపీఎం కార్యాలయంలో శనివారం అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా మాట్లాడుతూ గూడూరు ఒకటి, రెండో పట్టణాలను కలుపుతూ నిర్మాణం చేపట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు జీ శివకుమార్, ప్రసాద్, చంద్రయ్య, ఇంద్రవర్ధన్, శ్రీనివాసచారి, పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న కోట సునీల్‌కుమార్, వేదపండితులు

గూడూరురూరల్: పట్టణంలోని శ్రీసాయి సత్సంగ నిలయంలో శనివారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదుర్గ అమ్మవారు మహాసరస్వతి అమ్మవారి అలంకారంలో దర్శనమిచ్చారు. మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్ట ఉండడంతో చదువుల తల్లి సరస్వతీ రూపంలో దుర్గాదేవి దర్శనమిచ్చే పవిత్రమైన రోజు కావడంతో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్టు నిర్వాహకులు కోట సునీల్‌కుమార్ తెలిపారు.

డ్రైవర్, క్లీనర్‌కు గాయాలు



దెబ్బతిన్న ట్రక్కు వ్యాన్

నాయుడుపేటటౌన్: మండలంలోని అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారి కూడలి సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్‌కు గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు కథనం మేరకు.. ఓ ఖాళీ ట్యాంకర్ చెన్నై నుంచి వైజాగ్‌కు బయలుదేరింది. మండలంలోని అయ్యప్పరెడ్డిపాళెం వద్దకు వచ్చే సరికి ట్యాంకర్ డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకున్నాడు. దీంతో ట్యాంకర్ డివైడర్ దాటుకుని ఆవతలి వైపు చేపల లోడ్‌తో వస్తున్న మీని ట్రక్కును ఢీన్నాడు. దీంతో ట్యాంకర్ డ్రైవర్‌తో పాటు క్లీనర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాపూరులో కలశాల ప్రదర్శన



రాపూరు: ఆజాద్‌కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మండల అధికారుల ఆధ్వర్యంలో నాభూమి -నాదేశం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని 21 పంచాయతీల్లో సేకరించి కలశాలతో ప్రదర్శన జరిపారు. విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. ఎంపీడీఓ అప్పాజీ, తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

శిరసనంబేడు మైనింగ్ రగడ

పెళ్లకూరు: మండలంలోని శిరసనంబేడులో ఉన్న మైనింగ్ క్వారీలో శనివారం మైనింగ్ లీజుదారు వర్సస్ మెగా కంపెనీ యాజమాన్యం మధ్య వివాదం నెలకొంది. బాధితురాలు కథనం మేరకు.. గ్రామంలోని సర్వే నంబరు 91/పీ లో 24హెక్టార్ల భూమి 2007 నుంచి 2025 వరకు సర్వేపల్లి ప్రవీణ అనే మహిళ సన్నిహిత ఎంటర్ ప్రైజెస్ పేరు మీదుగా అనుమతులు పొంది ఉంది. అయితే ఆమె భర్త సర్వేపల్లి విజయశేఖర్ పోర్జరీ సంతకంతో మెగా కంపెనీకి మైనింగ్ తవ్వకాలు చేసుకోవడానికి ఒప్పుకున్నట్లు వివరించింది. విషయం తెలుసుకున్న ఆమె గత ఫిబ్రవరిలో విజయశేఖర్‌పై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో విజయశేఖర్ మైనింగ్‌ను ప్రవీణకు అప్పగించడంతో మెగా కంపెనీ తవ్వకాలను నిలిపేశారు. అయితే శనివారం ఒక్కసారిగా మెగా కంపెనీకి చెందిన వాహనాలు మైనింగ్‌లోకి ప్రవేశించి యంత్రాలతో లారీలకు లోడింగ్ చేసుకుని తీసుకెళ్లే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకుంది. అటు మెగా కంపెనీ యాజమాన్యం, ఇటు సన్నిహిత ఎంటర్ ప్రైజెస్ సిబ్బంది వాగ్వాదాలకు దిగి వాహనాలను అడ్డుకుని నిలిపేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష



గూడూరురూరల్: కిట్ అందజేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవసేనమ్మ



గూడూరురూరల్: శిబిరంలో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి



నాయుడుపేట: కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

గూడూరురూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ రక్ష అని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీ దేవసేనమ్మ అన్నారు. గూడూరులోని సీఎస్ఎం ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వైద్యులు రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ రాఘవరెడ్డి, నాయకులు ఏ మురళి, కోదండరామయ్య, గోపాల్ యాదవ్, సురేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఇమ్రాన్ పాల్గొన్నారు. అనంతరం సీఎస్ఎం ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి సందర్శించారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

నాయుడుపేట: పేదలు, మహిళలు, రైతులు, అన్ని వర్గాల వారికి మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కల్లిపేడు సచివాలయం వద్ద శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయుష్మాన్ భారత్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు, వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. జేసీఎస్ మండల కన్వీనర్ కిషోర్ యాదవ్, పార్టీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ రాధ, వైస్ ఎంపీపీ ఏ కృష్ణవేణి, సర్పంచ్‌లు రత్నమ్మ, రాజేశ్వరమ్మ, కరుణాకర్‌రెడ్డి, నాయకులు వీ సుధాకర్, ఏ శ్రీనివాసులు, దయాకర్ రెడ్డి, ఎన్‌సీఆర్, శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం

కోట: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని ఎంపీడీఓ భవానీ అన్నారు. మండలంలోని ఊసుగుంటపాళెంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరిగింది. ఎంపీపీ దాసరి అంజమ్మ, సర్పంచ్ చెంగయ్య, నాగూర్‌యాదవ్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

సూళ్లూరుపేట రూరల్: పేద ప్రజల కోసమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేశారని ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కేసీఎస్‌గుంట సచివాలయం పరిధిలోని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీడీఓ ప్రమీలారాణి, పీహెచ్‌సీ వైద్యులు రమణయ్య, కుదిరి సర్పంచ్ చెంగయ్య , బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భద్రత

సైదాపురం: పేదలకు సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేశారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు జెడ్పీ సీఈఓ చిరంజీవి శిబిరాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ శారద, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఓలు పురుషోత్తం, హైమావతి, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, నేతలు మాలకొండారెడ్డి, ఉపసర్పంచ్ శివకుమార్ పాల్గొన్నారు.

కంటి వెలుగుకు స్పందన

చిల్లకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పీహెచ్‌సీ వైద్యులు శ్రీపావని, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యం

గూడూరురూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారని విందూరు ఎంపీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి అన్నారు. రూరల్ పరిధిలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, సర్పంచ్ మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: మండల కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపీనాథ్, జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరత్నమ్మ, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

దక్కిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు కే రాజేశ్వరి, ఎంపీపీ జీ రాజశేఖర్ తెలిపారు. మండలంలోని పలుగోడులో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ ప్రసన్నకుమారి వైద్యులు చక్రవర్తి, నీరజ, నాయకులు రమణారెడ్డి, రత్నం పాల్గొన్నారు.